

## సింహం

మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

**ఆదాయం: 14 వ్యయం: 2**

**రాజపూజ్యం: 1 అవమానం: 7**

**చైత్రం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. ఆలోచనలను ఆచరణలో పెట్టి సత్ఫలితాలు పొందుతారు. మానసికంగా సంతృప్తి చెందుతారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. విద్యార్థులకు మంచి సమయం.

**వైశాఖం:** వివాహాది శుభకార్యాల ప్రయత్నాలు ఫలిస్తాయి. చేసే పనిలో తృప్తి లభిస్తుంది. ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. స్నేహితులు, ఆత్మీయుల సహకారం లభిస్తుంది.

**జ్యేష్ఠం:** ఈ నెల అనుకూలంగా ఉన్నా, అధిక శ్రమతో పనులు పూర్తవుతాయి. ఉద్యోగులకు పనిభారం పెరుగుతుంది. ఉద్యోగ ప్రయత్నం చేసేవారికి ఊరట లభిస్తుంది. శుభకార్యాలు చేపడతారు.

**ఆషాఢం:** ప్రారంభించిన పనుల్లో ఆటంకాలు ఎదురవుతాయి. రావలసిన డబ్బు చేతికి ఆలస్యంగా అందుతుంది. పిల్లల చదువుల విషయంలో అనుకూలత ఉంటుంది. రుణబాధలు తీరుతాయి.

**అధిక-నిజ శ్రావణం:** ఆదాయం స్థిరంగా ఉంటుంది. అవసరానికి డబ్బు అందుతుంది. సహోద్యోగులతో స్నేహంగా ఉంటారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనవసర ఆలోచనలు కట్టిపెట్టండి.

**భాద్రపదం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. కుటుంబసభ్యులతో సంతోషంగా ఉంటారు. దేవతా, గురుభక్తి పెరుగుతుంది. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారంలో లాభాలు గడిస్తారు.

**ఆశ్వయుజం:** ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి వ్యక్తుల సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో పనిభారం పెరిగినా విజయం సాధిస్తారు.

**కార్తికం:** కొత్త పరిచయాలతో కార్యానుకూలత. శుభకార్యాలకు హాజరవుతారు. ఆదాయం పెరుగుతుంది. బంధువుల సహకారం లభిస్తుంది. తోటి ఉద్యోగులతో సఖ్యత పెరుగుతుంది.

**మార్గశిరం:** ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. పనులు వాయిదా పడొచ్చు. ప్రయాణాల మూలంగా ఖర్చులు పెరుగుతాయి. మాసాంతంలో పరిస్థితి ఆశాజనకంగా మారుతుంది.

**పుష్యం:** ఉద్యోగ ప్రయత్నాలు తాత్కాలికంగా ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో అనుకూలత ఉంటుంది. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు. పెద్దల సహకారం లభిస్తుంది. విదేశీ ప్రయాణానికి అనుకూల సమయం.

**మాఘం:** మంచివ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. పూర్వం కన్నా ఆదాయం పెరుగుతుంది. విద్యార్థులకు అనుకూల సమయం. పోటీ పరీక్షల్లో రాణిస్తారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు.

**ఫాల్గుణం:** సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ఉద్యోగంలో స్థాన చలనం వల్ల సంతోషిస్తారు. వ్యాపారస్తులకు అనుకూల సమయం. ఆర్థిక లావాదేవీలు సంతృప్తికరంగా సాగుతాయి.

*** గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. అష్టమ శని ప్రభావం తగ్గడానికి ఆంజనేయస్వామి ఆరాధన చేసుకోండి. అనాథ చిన్నారులు, దివ్యాంగులకు ఉన్నంతలో ఆర్థికంగా సహకారం అందించండి. దుర్గాదేవి ఆరాధన వల్ల రాహువు అనుగ్రహం కలుగుతుంది.**



## కన్య

ఉత్తర 2,3,4, హస్త, చిత్త 1,2 పాదాలు

**ఆదాయం: 2 వ్యయం: 11**

**రాజపూజ్యం: 4 అవమానం: 7**

**చైత్రం:** ఈ నెల సామాన్యంగా ఉంటుంది. పెట్టుబడుల విషయంలో జాగ్రత్త అవసరం. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకుంటారు. కొత్త పనుల్లో ఆచితూచి వ్యవహరించండి. వివాదాలకు దూరంగా ఉండండి.

**వైశాఖం:** ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తవుతాయి. అన్నదమ్ములలో సఖ్యత నెలకొంటుంది. రావలసిన డబ్బు ఆలస్యంగా చేతికందుతుంది. ధార్మిక, సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటారు. నలుగురికీ సాయమందిస్తారు.

**జ్యేష్ఠం:** కుటుంబంలో పెద్దల సహకారం లభిస్తుంది. కుటుంబంతో కాలం సంతృప్తిగా గడుపుతారు. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. అనవసరమైన విషయాల్లో తలదూర్చడం వల్ల చికాకులు కలుగవచ్చు.

**ఆషాఢం:** ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఉద్యోగులకు పనిభారం పెరుగవచ్చు. అయినా, అధికారుల ఆదరణ, సహోద్యోగుల సహకారం లభిస్తుంది. ఆదాయంలో అస్థిరత కారణంగా పనుల్లో జాప్యం జరుగవచ్చు.

**అధిక-నిజ శ్రావణం:** మానసికంగా ఒత్తిళ్లు ఉంటాయి. అన్ని వేళలా అత్యుత్సాహం వద్దు. ఆచితూచి పనులు చక్కబెట్టండి. నెలాఖరున విద్యార్థులకు అనుకూల సమయం. పోటీపరీక్షల్లో సత్ఫలితాలు సాధిస్తారు.

**భాద్రపదం:** పట్టుదలతో పనులు పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాల్లో సంతృప్తి ఉన్నా పనివారితో ఇబ్బందులు ఎదురవ్వొచ్చు. స్నేహితుల వల్ల కొన్ని పనులు నెరవేరుతాయి. వివాదాల జోలికి వెళ్లకండి.

**ఆశ్వయుజం:** బంధువులు, స్నేహితులతో వాగ్వివాదాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తపడండి. శ్రమ ఎక్కువైనా చేపట్టిన కార్యాల్లో విజయం సాధిస్తారు. నలుగురికీ ఉపయోగపడే పనులు చేస్తారు. అనవసరమైన ప్రయాణాలు తగ్గించుకోండి.

**కార్తికం:** ఆదాయం క్రమేపీ పెరుగుతుంది. కొత్త పనులు చేపట్టే ముందు ఆచితూచి వ్యవహరించండి. స్నేహితుల సహకారం తీసుకోండి. ఉద్యోగస్తులకు పనిభారం పెరుగుతుంది. అధికారుల మెప్పు లభిస్తుంది.

**మార్గశిరం:** ఈ నెలలో సంతృప్తికరమైన ఫలితాలు ఉంటాయి. కొత్త పరిచయాల వల్ల కలిసివస్తుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకుంటారు.

**పుష్యం:** పట్టుదలతో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులు అనుకూల ఫలితాలు సాధిస్తారు. కొత్త ఒప్పందాల విషయంలో ఆచితూచి స్పందించండి. రుణ ప్రయత్నాలు సఫలం అవుతాయి.

**మాఘం:** ఇంట్లో ప్రశాంత వాతావరణం ఉంటుంది. బయటి వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి. వివాదాలకు దూరంగా ఉండండి. సంఘంలో ఉన్నతస్థానంలో ఉన్న వ్యక్తుల సహకారంతో కొన్ని పనులు చక్కబడతాయి.

**ఫాల్గుణం:** శ్రమకు తగిన ఫలితం పొందుతారు. ఆలస్యంగా అయినా రావలసిన డబ్బు చేతికి అందుతుంది. అధికారులతో సత్సంబంధాలు కొనసాగించండి. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

*** గురువు, శని, రాహు, కేతు గ్రహాల ప్రీత్యర్థం జప, క్షీర తర్పణ, హోమ, దానాదులు చేయండి. కేతువు అనుగ్రహం కోసం సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన చేసుకోండి. తరచూ ఆదివారాలు దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించండి**